# 33

# నజరేతులో తృణీకరింపబడుట

## (13:53-58)

ఈ మధ్యంతర పేరాగ్రాఫ్ ఒక నూతన విభాగ ప్రారంభమునకు గుర్తుపెట్టుచు, 12:46–50లో గల వాక్యభాగము యొక్క పరిణామమైయుండి, పదమూడవ అధ్యాయంలోని ఉపమానములకు ముగింపు కుండలీకరణముగా ప్రయోజనపడుచున్నది. రెండు పేరాగ్రాఫ్‌లు, ప్రజలు యేసు గూర్చి కలిగియుండిన తప్పుడు భావనను మరియు ఆయన యెడల వారు ప్రదర్శించిన తృణీకారమునేగాక, ఆయన యొక్క ఇహలోక కుటుంబమును కూడ చిత్రీకరించుచున్నవి.

### "ఆశ్చర్యపడిరి" (13:53–56)

**[53]యేసు ఈ ఉపమానములు చెప్పి చాలించిన తరువాత, ఆయన అక్కడ నుండి వెళ్లి స్వదేశమునకు వచ్చి, సమాజమందిరములలో వారికి బోధించుచుండెను. [54]అందువలన వారాశ్చర్యపడి–ఈ జ్ఞానమును ఈ అద్భుతములును ఇతని కెక్కడనుండి వచ్చినవి? [55]ఇతడు వడ్లవాని కుమారుడు కాడా? ఇతని తల్లిపేరు మరియ కాదా? యాకోబు యోసేపు సీమోను యూదాయనువారు ఇతని సోదరులు కారా? [56]ఇతని సోదరీమణులందరు మనతోనే యున్నారు కారా? ఇతనికి ఈ కార్యములన్నియు ఎక్కడనుండి వచ్చెనని చెప్పుకొని ఆయన విషయమై అభ్యంతరపడిరి.**

**వచనము 53**. **యేసు** ఈ మాటలు చెప్పి **చాలించిన తరువాత** అను పదజాలము, మత్తయి వ్రాసిన సువార్తలో మధ్యంతరముగా నున్న అనేక పరిస్థితులను సూచించుచు, యేసు ఉపదేశములను ముగించుచున్నది (7:28, 29; 11:1; 13:53; 19:1; 26:1). మన ప్రభువైన యేసు క్రీస్తు ఆయన చెప్పుచుండిన **ఉపమానములను ముగించిన పిదప, ఆయన అక్కడ నుండి వెళ్లిపోయాడు**; అనగా, ఆయన కపెర్నహూమును విడచి వెళ్లిపోయాడు.

**వచనము 54.** యేసు **తన స్వదేశమునకు, గలిలయలోని నజరేతునకు వచ్చాడు** (2:23 పై గల వ్యాఖ్యానము చూడు). ఆయన తన వ్యక్తిగత పరిచర్యను ప్రారంభించినప్పటి నుంచి కూడ తన స్వదేశమును సందర్శించుట ఇదే తొలి సారి కాదని స్పష్టముగా తెలియుచున్నది. లూకా 4:16–30లోని వాక్యభాగము, అరణ్యములో ఆయన ఎదుర్కొనిన శోధనలకు వెనువెంటనే మరియు యేసు కపెర్నహూములో నివసించుటకు మొదలుపెట్టక మునుపు సంభవించిన సందర్శనముతో పరోక్షంగా ముడిపెట్టుచున్నది. మత్తయి సువార్తలోను మరియు మార్కు సువార్తలోను, ఆయన పరిచర్య చేయుచుండిన రోజుల్లో యేసు నజరేతుకు అటుతరువాత వెళ్లాడని మనము చదువుదుము (మార్కు 6:1–6).

"తన వాడుక చొప్పున" (లూకా 4:16), **యేసు వారి సమాజమందిరములోనికి వెళ్లి, వారికి బోధించుటకు మొదలుపెట్టెను**. ఈ సంఘటనలు సబ్బాతు దినమున సంభవించినవని

మార్కు రచించుచున్నాడు (మార్కు 6:2). మత్తయి వ్రాసిన సువార్తలోని ఈ వాక్యభాగము, యేసు ఒక సమాజమందిరము లోనికి వెళ్లి ఉపదేశించుట గూర్చి సువార్తలలో పేర్కొనబడిన చివరి ప్రస్తావనయైయున్నది. నజరేతులోని తన స్వదేశ ప్రజానీకము యేసు బోధలకు **ఆశ్చర్యపడుచు, ఈ జ్ఞానమును ఈ అద్భుతములను ఇతనికెక్కడ నుండి వచ్చినవి?** అని ఆయన విషయమై ప్రశ్నించుచుండిరి. వారు ఆయనను దాదాపుగా ఆయన జీవితమంతటిలోను ఎరిగియుండిరి (2:19–23 చూడు). నజరేతు నుండి వెళ్లిపోక మునుపు, ఆయన ఊరూర తిరుగుచు, ఒక ప్రదేశము నుండి మరియొక ప్రదేశమునకు వెళ్లుచుండిన ప్రబోధకుడు కాడు, సరికదా అద్భుతములు చేయువాడు కూడ కాడు; కానీ ఇప్పుడు ఆయన ఈ రెండు పనులు చేయుచుండెను.

**వచనము 55.** ప్రజలు యేసును **వడ్రంగి కుమారుడుగా** ఎరిగియుండిరి. ఆయన తన ఇహలోక తండ్రి అడుగుజాడల్లో నడుచుకొనుచుండెను, గనుక ఆయన తానే ఒక వడ్రంగివాడయ్యాడు (మార్కు 6:3). యూదీయ కుమారుడు తన తండ్రిచేయుచుండు వ్యాపారమును/వృత్తిని నేర్చుకొనుట వానికి అదొక వాడుకయై యుండినది (ఫిలిప్పీయులకు 2:22 చూడు). "తన కుమారునికి ఒక నేర్పరితనమును నేర్పించని తండ్రి, వానికి దొంగతనము చేయుట నేర్పించుచున్నాడు" అని యూదుల నానుడి ఒకటి చెప్పుచున్నది.[1] *Tektōn*అను గ్రీకు పదము, "వడ్రంగి" అని సాంప్రదాయికముగా అనువదింపబడినది. యేసు తన తండ్రి యొక్క వడ్రంగి కొట్టులో, బహుశా గృహోపకరణములను లేదా వ్యవసాయ పనిముట్లను తయారుచేయుచు ఎదుగుచుండెనని తరుచుగా చిత్రీకరింపబడినాడు. ఏదిఏమైనా, *tektōn* అను గ్రీకు పదము మొత్తంపైని ఒక "రాతిపనివాడు" లేక "భవన నిర్మాణకుడు"ను కూడ సూచింపవచ్చును.[2] ఆధునిక బైబిలు పండితుల చేత ఈ రెండవ నిర్వచనము ఎక్కువగా అంగీకరింపబడుచున్నదై యున్నట్లు అగుపించుచున్నది. యోసేపు మరియు యేసు వడ్రంగి పనుల నిమిత్తమై ఒక చోట నుండి మరొక చోటికి పయనించి యుండవచ్చును, ఏలయనగా నజరేతు, కైసరయ మరియు తిబెరియ వంటి ప్రధాన పట్టణములకు దారులు తీయుచుండిన ప్రధాన రహదారులకు సమీపములో నుండినది.[3] ఇంతేగాక, సెఫోరిస్ పట్టణము నజరేతునకు ఉత్తరము కొన్ని మైళ్ల దూరములోనే యుండినది, మరియు యేసు యౌవనుడుగా పెరుగుచు పెద్దవాడగుచుండిన రోజుల్లో అది హేరోదు అంతిపయ చేత పునఃనిర్మింపబడుచుండినది. యోసేపు మరియు యేసు భవననిర్మాణ పనుల నిమిత్తమై అచ్చటికి క్రమము తప్పక వెళ్లియుండవచ్చును.[4]

ప్రజలు **మరియను** యేసు **తల్లిగాను, యాకోబు** మరియు **యోసేపు మరియు సీమోను మరియు యూదా** అనువారిని **ఆయన సహోదరులుగా** కూడ గుర్తుపట్టారు (12:46పై గల వ్యాఖ్యానములను చూడు).

**వచనము 56. ఇతని అక్కచెల్లెండ్రందరు మనతోనే యున్నారు కారా?** యేసుకు కనీసము ఇద్దరు సహోదరిలుండిరని వారడిగిన ప్రశ్న సూచించుచున్నది, మరియు బహుశా యింకా ఎక్కువ మంది ఉండియుండవచ్చునని "అందరు" అను విశేషణము తెలియజెప్పుచున్నది. ఈ స్త్రీలు ఈ వచనములోను మరియు మార్కు 6:3లో మాత్రమే పేర్కొనబడియున్నారు, కానీ వారి నామధేయములు ఇవ్వబడలేదు. ఈ ప్రశ్న యింకా రెండు అభిప్రాయములను సూచించుచున్నదని కొందరు నమ్ముదురు. మొదటిది, యేసు అక్కచెల్లెండ్రు "అందరు

మనతోనే" అని చెప్పబడుచున్నదనగా, ఆ స్త్రీలు స్థానిక పురుషులను వివాహము చేసికొని నజరేతులోనే స్థిరపడి యున్నారని అర్థము. రెండవది, మరియు సహోదరులు అచ్చట యిక నివసించుచుండుట లేదు. బహుశా యేసు (పెద్ద కుమారుడైనవాడు) కపెర్నహూములో స్థిరనివాసమేర్పరచుకొనినప్పుడు వారు ఆయనతో కూడ అచ్చోటికి మారియుండవచ్చును. ఆయన యొక్క ఇహలోక తండ్రి యోసేపు, ఈ గ్రంథ భాగములో పేర్కొనబడలేదు, బహుశా అప్పటికి ఆయన మరణించి యుండవచ్చును.

**ఇతనికి ఈ కార్యములన్నియు ఎక్కడ నుండి వచ్చెను** అని కూడ అచ్చటి ప్రజలు ప్రశ్నించారు. యేసు గూర్చి వారికి తెలిసియుండని విషయమును చూచి వారు ఆశ్చర్యచకితులయ్యారు.

## "అభ్యంతరపడిరి" (13:57)

**57ఆయన విషయమై అభ్యంతరపడిరి. అయితే యేసు-ప్రవక్త తన దేశములోను తన ఇంటను తప్ప, మరి ఎక్కడనైనను ఘనహీనుడు కాడని వారితో చెప్పెను.**

**వచనము 57**. యేసు వలెనే నజరేతులో సహవసించుచుండిన వారు ఆయనను బాగుగా ఎరిగి యుండినందు వలన, **ఆయన విషయమై వారు అభ్యంతరపడిరి**. దేవుడు వారిలో నుండే ఒక ప్రవక్తను లేవదీయగలడని నమ్ముటకు నజరేతు పట్టణవాసులకు కష్టమగుచుండినది (యోహాను 1:46 చూడు). ఆయన ఉపదేశములు వారి అనేక నమ్మకములను సవాలు చేయుచుండెను (లూకా 4:23-27). ("అభ్యంతరపడిరి" అను పదము గూర్చి 11:6పై గల వ్యాఖ్యానము చూడు.) జనసమూహములు యేసును తృణీకరించుట మూలమున ఆయన, **ప్రవక్త తన దేశములోను తన ఇంటను తప్ప, మరి ఎక్కడనైనను ఘనహీనుడు కాడని** సెలవియ్యవలసి వచ్చినది.

## "అవిశ్వాసము' (13:58)

**58వారి అవిశ్వాసమునుబట్టి ఆయన అక్కడ అనేకమైన అద్భుతములు చేయలేదు.**

**వచనము 58**. **వారి అవిశ్వాసమునుబట్టి**, యేసు **అక్కడ అనేకమైన అద్భుతములు చేయలేదు.** మార్కు వ్రాయుచున్నదాని ప్రకారము, "... కొద్దిమంది రోగులమీద చేతులుంచి వారిని స్వస్థపరచుట తప్ప మరి ఏ అద్భుతమును ఆయన అక్కడ చేయజాలకపోయెను" (మార్కు 6:5). అలాగైతే, ప్రజలు అవిశ్వాసులై యుండుటనుబట్టి యేసు అద్భుతములు చేయుటలో విఫలుడయ్యాడని మత్తయి వ్రాసిన మాటలు సూచించుచున్నాయా? బహుశా, సూచించకపోవచ్చును. అచ్చటి ప్రజలు ఆయనయందు విశ్వాసముంచలేదు, గనుక అద్భుతకార్యముల కొరకు ఆయన యొద్దకు కొందరు మాత్రమే వచ్చిరని గ్రంథపాఠము సామాన్యముగా తెలియచెప్పుచున్నది. ఆయన యందు విశ్వాసముంచి ఆయన యొద్దకు వచ్చినవారు స్వస్థతపొందారు. సమస్య అంతా యేసు శక్తిలో కాదు, కానీ ఆయనను మరియు ఆయన ఉపదేశములను అంగీకరించుటకు ప్రజలు మొండిగా తృణీకరించుటలోనే యున్నది.

## యేసు క్రీస్తు యెడల మనము అభ్యంతరపడుచున్నామా? (13:53–58)

యేసు క్రీస్తు విషయమై ప్రజలు అభ్యంతరపడ్డారు. ఆయన స్వదేశవాసులు ఆయన విషయమై అభ్యంతరపడ్డారు (13:57; మార్కు 6:3; లూకా 4:28, 29; యోహాను 1:46 చూడు) యేసు విషయమై ప్రజలు ఈ రోజుల్లో ఎందుకు అభ్యంతరపడుచున్నారు?

1. *యేసు భౌతిక విషయాల కంటె ఎక్కువగా ఆధ్యాత్మిక విషయాల గూర్చి చింతించుచుండెను.* ఆయన, శరీరము కంటె ఎక్కువగా ఆత్మ గూర్చి ఆందోళన చెందుచుండెను. ఆయన, భౌతిక శరీరము గూర్చి చింతించుచుండెను, కానీ ఈ విషయమును ఆయన దానికి సరిపడు దృక్పథములోనే ఉంచాడు. ప్రజలు ఏ విషయానికి ఎక్కువ ప్రాముఖ్యత నిచ్చుచున్నారు? నేటి మన సమాజము భౌతిక విషయాలతో మత్తెక్కియున్నది. దూరదర్శిని వంటి ప్రసార మాధ్యములు మన పిల్లలకు వైరాగ్యము, నిస్వార్థము, మరియు ఆత్మత్యాగమునకు బదులుగా, మితిమీరిన స్వయం లాలసత్వము మరియు మితిమీరిన స్వయంజాలని నేర్పించుచున్నవి. జీవితంలో వాస్తవముగా ప్రాముఖ్యమైనవై యున్న విషయాల గూర్చి వారేమి నేర్చుకొనుచున్నారు?

2. *అందరికి తెలిసిన జీవితములోని సామాన్య విషయములను ఆయన హెచ్చించాడు.* ఆయన కాలమందు చెలామణి యగుచుండిన యూదా మతము యొక్క అంగరంగ వైభవముతో కూడిన అట్టహాసము యెడల ఆయన అసంతుష్టిచెందాడు. ఆయన సామాన్యమైన జీవిత విధానములను అవలంబించుచు అత్యంత సామాన్య మానవుడుగా జీవించాడు. ఆయన శక్తిమంతులను సిగ్గుపరచుటకు బలహీనమైనవి మరియు మతిహీనమైన విషయాలను ఉపయోగించాడు (1 కొరింథీయులకు 1:26–29). "క్రీస్తులో నున్న సరళత" నుబట్టి కొందరు చెరపబడుదురని పౌలు భయపడుచుండెను (2 కొరింథీయులకు 11:3; NKJV). ఆరాధనకు సంబంధించిన సామాన్య చర్యలనుబట్టి లేక సామాన్యమైనదై యున్న రక్షణ ప్రణాళికనుబట్టి మనము అవమానముపాలగుచున్నామా?

3. *యేసు, ఆయన రోజుల్లో అత్యధికంగా ప్రాధాన్యత ఇవ్వబడుచుండిన నమ్మకములను మరియు సాంప్రదాయములను కొన్నింటిని క్రీస్తు వ్యతిరేకించాడు.* ఆయన యూదుల నాయకులతో ఏకీభవించియుండినట్లయితే, వారు ఆయన యొద్దకు గుంపులు గుంపులుగా వచ్చెడివారే. కానీ, దానికి మారుగా, ఆయన వారి పాపిష్ఠి పనులను మరియు మత సంబంధమైన పొరపాట్లను ఖండించాడు. వేషధారణ గూర్చి వారిపై నేరము మోపుచు, వారు నీతిని అభ్యసించవలసి యున్నదని వారిని హెచ్చరించాడు (6:2, 5, 16; 15:3–11). పారమార్థికమైన ప్రపంచంలో ప్రజాదరణ పొందిన సిద్ధాంతములలో కొన్ని నిర్దిష్టమైన వాటిని యేసు క్రీస్తు ఉపదేశించలేదని వారు తెలిసికొనినప్పుడు ఈ నాడు కొందరు అభ్యంతరపడుచున్నారు. ఒకనిని రక్షించుటకు యేసు క్రీస్తు సువార్త మాత్రమే దేవుని శక్తియై యున్నది (రోమీయులకు 1:16).

మనము జీవితములోని ఐహిక విచారముల కంటె ఎక్కువగా ఆధ్యాత్మిక అంశముల గూర్చి చింతించుచున్నవారమై యుండవలెను. యేసు క్రీస్తు వచ్చి, మనతో కూడ అనుదినము నడుచుచున్నట్లయితే, అప్పుడు మనమేంచేస్తాము? మన పరిస్థితిని గమనించి ఆయన

వ్యాఖ్యాన రీతిగా చెప్పుచుండు మాటలనుబట్టి మనము అభ్యంతరపడుదుమా?

---

సూచనలు

[1]Tosefta *Qiddushin* 1.11. [2]Walter Bauer, *A Greek-English Lexicon of the New Testament and Other Early Christian Literature,* 3d ed., red. and ed. Frederick W. Danker (Chicago: University of Chicago Press, 2000), 995. [3]W. F. Albright and C. S. Mann, *Matthew*, The Anchor Bible (Garden City, N.Y.: Doubleday Co., 1971), 173 చూడు. [4]Richard Batey, *Jesus and the Forgotten City* (Grand Rapids, Mich.: Baker Book House, 1991), 70-82.